# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 31-10-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1.** **సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఏక్తా నగర్‌లో జరిగే జాతీయ ఐక్యతా దినోత్సవం వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు పాల్గొంటారు.**

**2.** **ఆంధ్రప్రదేశ్ లో మోంథా తుపాను కారణంగా 5 వేల 265 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు.**

**3.** **తెలంగాణాలో మొంథా తుపాను బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.**

**4.** **తుపాను వల్ల ఆంధ్రప్రదేశ్ లో జరిగిన పంట నష్టాలపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతామని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు తెలిపారు.**

**5.** **ఐసిసి మహిళల ప్రపంచకప్ లో భాగంగా జరిగిన రెండో సెమీఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో భారత్ 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా పై విజయం సాధించింది.**

=========================

స్వతంత్ర భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, హోంశాఖమంత్రి, ఉక్కు మనిషిగా పేరు గాంచిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి ఈరోజు. సర్దార్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం 2014 నుండి ప్రతి ఏటా అక్టోబర్ 31వ తేదీని రాష్ట్రీయ ఏక్తా దివస్.. జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తోంది.

1875 అక్టోబర్ 31వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని నడియాడ్ లో ఆయన జన్మించారు. వల్ల భాయ్ పటేల్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలకపాత్ర పోషించారు.జునాఘడ్ భారత్‌లో అంతర్భాగమని ఆ మహనీయుడు ఒక సందర్భంలో ఉటంకిస్తూ...

..వాయిస్...7 సెకన్లు (పటేల్)

-------------------------

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో జరిగే జాతీయ ఐక్యతా దినోత్సవం 2025 వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశ ఐక్యత, వైవిధ్యాన్ని ప్రదర్శించే కవాతు, సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహిస్తారు. అనంతరం ఐదుగురు శౌర్య చక్ర అవార్డు గ్రహీతలు,జార్కండ్‌లో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలలో, జమ్మూకాశ్మీర్‌లో ఉ

గ్రవాద నిరోధక కార్యకలాపాలలో అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించిన సైనికులను సత్కరిస్తారు. ఐక్యతా దినోత్సవాన్ని రెండు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశలో భాగంగా ఈ రోజు నుండి నవంబర్ 25, వరకు ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోని అన్ని జిల్లాల్లో జిల్లా స్థాయి పాదయాత్రలు నిర్వహిస్తారు. రెండవ దశ నవంబర్ 26 నుండి డిసెంబర్ 6 వరకు జరగనుంది.

---------------------------

మోంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్ లోని వివిధ రంగాలకు 5 వేల 265 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తుపాను నష్టంపై అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన నిన్న ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వ్యవసాయ రంగానికి 829 కోట్ల రూపాయలు, రహదారులు, భవనాల శాఖకు 2 వేల 79 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. తుపాను సహాయ చర్యల్లో అధికారులు, ఇతర సిబ్బంది నిబద్ధతతో పని చేశారని చంద్రబాబు నాయుడు పేర్కొంటూ,

వాయిస్ 30 సెకన్లు

---------------------------

తెలంగాణాలో మొంథా తుపాను బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో హైదరాబాదు నుండి ఆయన నిన్న దృశ్య మాధ్యమ సమావేశం నిర్వహించారు. తుపాను బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని అధికారులను ముఖ్య మంత్రి ఆదేశించారు. తుపాను ప్రభావిత వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాలను రేవంత్ రెడ్డి ఈ రోజు విహంగ వీక్షణం ద్వారా పరిశీలించనున్నారు.

---------------------------

నిరంతర పర్యవేక్షణ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-సెప్టెంబర్ వరకు మొదటి 6 నెలల్లో వైద్య ఆరోగ్య శాఖలో చేపట్టిన మార్పులు, కార్యక్రమాలపై మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 6 నెలల్లో వైద్య సిబ్బంది హాజరు, ఓపీ, ఐపి సేవల్లో పురోగతి నమోదైందని ఓపీ సేవలకు వేచివుండే సమయం తగ్గిందని తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ పథకాల అమలులో తూర్పు గోదావరి, కడప, తిరుపతి జిల్లాలు అగ్రస్థానంలో నిలవగా అల్లూరి సీతారామరాజు, గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలు చివరి స్థానంలో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

---------------------------

మొంథా తుపాను వల్ల ఆంధ్రప్రదేశ్ లో జరిగిన పంట నష్టాలపై సర్వే పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతామని వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు చెప్పారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం తాడిగడపలో తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను మంత్రి నిన్న పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,

వాయిస్ 32 సెకన్లు

---------------------------

ఎగువప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు కృష్ణా, ఉపనదులకు వరద వస్తోందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది వరదను అధికారులతో కలిసి ఆయన నిన్న పరిశీలించారు. అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ, ప్రకాశం బ్యారేజికి 6 నుండి 6.5 లక్షల క్యూసెక్కులకు పైగా వరద వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. ఈక్రమంలో దిగువ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. కృష్ణా డెల్టా పరిధిలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ.. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

---------------------------

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మేరా యువ భారత్ ప్రకాశం జిల్లా అధికారి ఏ. మహేంద్ర రెడ్డి అన్నారు.

వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలపై ఒంగోలులో నిన్న సాయంత్రం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ, సర్దార్ 150 పేరుతో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. యువతకు పటేల్ ధైర్య,సాహసాలు, పట్టుదల గురించి తెలియజేయడం, వారిలో స్ఫూర్తి నింపడం ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశ్యమని ఆయన తెలియజేస్తూ,

వాయిస్ 32 సెకన్లు

---------------------------

ఐసిసి మహిళల ప్రపంచకప్ 2025 లో భారత మహిళా క్రికెట్ జట్టు ఫైనల్ కి చేరుకుంది. ముంబై వేదికగా నిన్న జరిగిన రెండో సెమీఫైనల్లో భారత్ 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా పై విజయం సాధించింది. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్ దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది.

---------------------------

అల్పపీడనంగా బలహీన పడిన 'మొంథా' తుపాను దక్షిణ చత్తీస్ గడ్ మీదుగా ఉత్తర వాయవ్య దిశగా కదిలి మరింత బలహీన పడుతుందని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కి.మీ ఎత్తులో విస్తరించి ఉందని, దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి జి. లక్ష్మీ తెలియజేస్తూ,

వాయిస్ 19 సెకన్లు

తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈ రోజు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

======================